**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 13 జూన్, 2023.**

## అరెస్టులకు ఖండన

పశ్చిమ గోదావరి జిల్లా ఎలమంచిలి మండలం చించినాడ గ్రామం పెరుగులంక భూముల్లో అక్రమ తవ్వకాలను నిరసిస్తూ దళితులకు సంఘీభావంగా అఖిలపక్ష సభ అనంతరం ప్రశాంతంగా నిర్వహిస్తున్న ప్రదర్శనను పోలీసులు అడ్డుకొని అరెస్టులు చేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది. దళితుల భూములలో అక్రమ తవ్వకాలను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తున్నది.

చించినాడ గ్రామంలో దళితులు 40 సంవత్సరాలనుండి సాగు చేసుకుంటున్న భూముల్లో ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు అండతో చేస్తున్న అక్రమ ఇసుక తవ్వకాలను ఆపాలని ఆందోళన చేస్తున్నారు. ఈ తవ్వకాల వల్ల పంటపొలాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం వారి గోడును పెడచెవిన పెట్టింది. గ్రామ ప్రజల నిరసనలకు సంఘీభావంగా ఈ రోజు చించినాడలో దళితులు, బలహీన వర్గాలు, పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అఖిల పక్ష సంఘీభావ సభ అనంతరం ప్రశాంతంగా ప్రదర్శన నిర్వహిస్తున్న సమయంలో పోలీసులు అడ్డుకుని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి బి.బలరాం, స్థానిక ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.బాలరాజుతో సహా 40 మందిని అరెస్టు చేయడం అప్రజాస్వామికం. పోలీసుల దాడిలో మహిళా నాయకురాలు పొగాకు పూర్ణతో సహా 10 మంది గాయపడ్డారు.

ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం, పోలీసులు అక్రమాలకు పాల్పడుతున్న వారికి కొమ్ముకాసి ప్రజలపై దౌర్జన్యానికి పాల్పడడం గర్హనీయం. తమ భూముల కోసం పోరాడుతున్న చించినాడ దళితులకు న్యాయం చేయాలని, అక్రమ తవ్వకాలను ఆపాలని సిపిఐ(ఎం) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

J. Jayaram

**(జె.జయరాం)**
ఆఫీసు కార్యదర్శి
సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ తరపున